رئاسة الشؤون الدينية
بالمسجد الحرام والمسجد النبوي

# హదీ, ఉద్హియా (ఖుర్బానీ జంతువు), మరియు తజ్కియా యొక్క నియమాలు

తెలుగు | تلغو | أحكام الهدي والأضاحي والتذكية

మస్జిద్ అల్ హరామ్ మరియు మస్జిద్ అన్నబవీల పర్యవేక్షణలోని ధార్మిక వ్యవహారాల శాస్త్రీయ కమిటీ

# أحكام الهدى والأضاحى والتذكية

# హదీ, ఉద్హియా (ఖుర్బానీ జంతువు), మరియు తజ్కియా యొక్క నియమాలు

మస్జిద్ అల్ హరామ్ మరియు మస్జిద్ అన్నబవీల పర్యవేక్షణలోని ధార్మిక వ్యవహారాల శాస్త్రీయ కమిటీ

## ముందుమాట

సర్వస్తోత్రాలన్నీ సర్వలోకాల ప్రభుపైన అల్లాహ్ కొరకే చెందుతాయి. మరియు సర్వలోకాల కొరకు కరుణగా పంపబడిన ప్రవక్తపై, ఆయన కుటుంబము పై, ఆయన సహచరులపై, ఆయన సున్నతులను అనుసరించిన వారిపై, ఆయన మార్గమును అనుసరించిన వారిపై తీర్పుదినం వరకు శుభాలు మరియు శాంతి కురియుగాక. అమ్మాబాద్:

ఇది హజ్ మరియు ఉమ్రా యాత్రికుల కోసం హదీ, ఉధ్హియా మరియు తజ్కియా యొక్క నియమాలలో ముస్లింకు అవసరమైన ముఖ్యమైన విషయాలను కలిగి ఉన్న సంక్షిప్త సందేశం. మేము దీనిని హరమైన్ షరీఫైన్ (రెండు పవిత్ర స్థలాలు) సందర్శించే పురుషులు మరియు స్త్రీల కోసం సేకరించాము; తద్వారా వారు తమ మత విషయాల గురించి జ్ఞానం మరియు అంతర్దృష్టి కలిగి ఉంటారు, దయామయుడైన అల్లాహ్ ఈ సందేశాన్ని ఉపయోగకరంగా, సత్కార్యంగా మరియు తన కోసం మాత్రమే స్వచ్ఛంగా చేయాలని మేము ప్రార్థిస్తున్నాము. ఆయనే ఉత్తమంగా అభ్యర్థించదగినవాడు మరియు అత్యంత కరుణాప్రదాత

మస్జిద్ అల్ హరామ్ మరియు మస్జిద్ అన్నబవీల
పర్యవేక్షణలోని ధార్మిక వ్యవహారాల శాస్త్రీయ కమిటీ

## హదీ మరియు ఉద్హియా ఆదేశాలు

అల్ హదీ: హరమ్ (పవిత్ర స్థలమైన మక్కా) వద్ద చెల్లించబడే మరియు అక్కడ బలియ్యబడే అన్ని జంతువులు (ఉదాహరణకు ఒంటెలు, గొర్రెలు, పశువులు మొదలైనవి) – వీటిని 'హదీ' అని పిలుస్తారు, ఎందుకంటే అవి అల్లాహ్ వైపు అంకితం చేయబడతాయి.

అల్ ఉద్హియా (అలిఫ్‌పై పేష్ మరియు హ జేర్‌తో పలకబడు తుంది): అల్లాహ్ కు దగ్గరవ్వడానికి ఈదుల్ అద్హా రోజు మరియు తష్రీఖ్ రోజులలో అల్లాహ్ కోసం వధించేది.

మరియు ముస్లింలందరూ వాటి చట్టబద్ధతపై ఏకాభిప్రాయం కలిగి ఉన్నారు.

మరియు హదీలో ఉత్తమమైనది: ఒంటెలు, తరువాత ఆవులు, అవి పూర్తిగా ఇవ్వబడితే; అధిక ధర కారణంగా మరియు పేదలకు ఎక్కువ మాంసం ద్వారా లాభం కలిగించటం, తదుపరి స్థానం గొర్రెకు ఉంటుంది.

మరియు ప్రతి జాతిలో ఉత్తమమైనది అత్యంత లావైనది, తరువాత అత్యధిక ధర కలిగినది; అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿ذَٰلِكَۖ وَمَن يُعَظِّمۡ شَعَٰٓئِرَ ٱللَّهِ فَإِنَّهَا مِن تَقۡوَى ٱلۡقُلُوبِ٣٢﴾ [الحج]

**"ఇదే! మరియు ఎవడైతే, అల్లాహ్ నియమించిన చిహ్నాలను గౌరవిస్తాడో, అది నిశ్చయంగా, హృదయాలలో ఉన్న దైవభీతి వల్లనే!" [22:32]**

గొర్రెలలో జజఉ (ఆరు నెలలు నిండినది) మరియు ఒంటెలు, ఆవులు మరియు మేకలలో సనీ  తప్ప మరేదీ సరిపోదు. ఒంటెలలో సనీ అంటే ఐదు సంవత్సరాలు నిండినది, ఆవులలో సనీ అంటే రెండు సంవత్సరాలు నిండినది మరియు మేకలలో సనీ అంటే ఒక సంవత్సరం నిండినది.

హదీలో ఒక గొర్రె ఒకరి తరపున సరిపోతుంది, మరియు ఉద్హియాలో ఒకరి తరపున మరియు అతని కుటుంబం తరపున సరిపోతుంది. మరియు ఒంటె మరియు ఆవు హదీ మరియు ఉద్హియాలో ఏడుగురి తరపున సరిపోతాయి; జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హుమా యొక్క హదీస్ ప్రకారం, ఆయన ఇలా అన్నారు:

((نَحَرْنَا مَعَ رَسُولِ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ عَامَ الْحُدَيْبِيَةِ الْبَدَنَةَ عَنْ سَبْعَةٍ، وَالْبَقَرَةَ عَنْ سَبْعَةٍ))

**"మేము హుదైబియా సంవత్సరంలో దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తోపాటు ఒంటె ఖుర్బానీ ఏడువ్యక్తుల తరపున ఇచ్చాము, మరియు ఆవు ఖుర్బానీ కూడా ఏడు వ్యక్తులు కలిసి ఇచ్చాము."**
వేరే పదాలలో ఇలా ఉంది:

((خَرَجْنَا مَعَ رَسُولِ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ مُهِلِّينَ بِالْحَجِّ فَأَمَرَنَا رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ أَنْ نَشْتَرِكَ فِي الْإِبِلِ وَالْبَقَرِ كُلُّ سَبْعَةٍ مِّنَّا فِي بَدَنَةٍ))

**“మేము మహనీయ దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి హజ్ నిమిత్తం బయల్దేరాము, దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాకు ఆజ్ఞాపించారు, మేము ఏడుగురు కలిసి ఒక ఒంటె లేదా ఆవు ఖుర్బానీ చేయాలని”.** వేరే పదాలలో ఇలా ఉంది:

((حَجَجْنَا مَعَ رَسُولِ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَنَحَرْنَا الْبَعِيرَ عَنْ سَبْعَةٍ، وَالْبَقَرَةَ عَنْ سَبْعَةٍ))

**“మేము ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు హజ్ యాత్రకు వెళ్ళాము, ఒంటె ఖుర్బానీ ఏడు వ్యక్తుల తరపున ఇచ్చాము, మరియు ఆవు ఖుర్బానీ కూడా ఏడు వ్యక్తులు కలిసి ఇచ్చాము.”**[1]

అబూ అయ్యూబ్ అల్ అన్సారీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం: ఆయనను ఒకసారి ఇలా అడిగారు "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఖుర్బానీలు (బలులు) ఎలా ఉండేవి? ఆయన ఇలా తెలిపారు:

((كَانَ الرَّجُلُ يُضَحِّي بِالْشَاةِ عَنْهُ وَعَنْ أَهْلِ بَيْتِهِ، فَيَأْكُلُونَ، وَيُطْعِمُونَ، حَتَّى تَبَاهَى النَّاسُ فَصَارَتْ كَمَا تَرَى))

**“ఒక వ్యక్తి తన మరియు తన ఇంటివారి తరపున ఒక గొర్రెను ఖుర్బానీ చేసేవాడు. వారు తినేవారు మరియు ఇతరులకు**

[1] దీన్ని ముస్లిం ఉల్లేఖించారు.

**తినిపించేవారు. కానీ ప్రజలు పరస్పరం పోటీ పడటం ప్రారంభించడంతో, అది ఇప్పుడు మీరు చూస్తున్నట్లుగా మారింది"[1]**

గొర్రె (ఒకటి మొత్తంగా బలిగా ఇవ్వడం) ఒంటె మరియు ఆవు యొక్క ఏడవ భాగం కంటే ఉత్తమమైనది.

హద్యు మరియు ఖుర్బానీకి అనారోగ్యంతో బాధపడుతున్న, అవయవాలు లేని, క్షీణించిన జంతువులు అనర్హం; కాబట్టి స్పష్టమైన గుడ్డితనం లేక పూర్తిగా గుడ్డిది, ఎముకలు తేలే బలహీనమైనది, ఆరోగ్యంగా ఉన్నదానితో నడవలేని కుంటిది, పూర్తిగా ముందు దంతాలు ఊడిపోయినది, వృద్ధాప్యం కారణంగా పాలు ఎండిపోయిన పొదుగు గలది, స్పష్టమైన అనారోగ్యంతో ఉన్నవి అనర్హం. హజ్రత్ బరా ఇబ్నె ఆజిబ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాతో మాట్లాడుతూ ఇలా అన్నారు:

**((أَرْبَعٌ لَا تَجُوزُ فِي الْأَضَاحِي: الْعَوْرَاءُ الْبَيِّنُ عَوَرُهَا، وَالْمَرِيضَةُ الْبَيِّنُ مَرَضُهَا، وَالْعَرْجَاءُ الْبَيِّنُ ظَلْعُهَا، وَالْعَجْفَاءُ الَّتِي لا تُنْقِي))**

**"నాలుగు రకాల పశువులు బలిపశువులుగా అనుమతించ బడవు: స్పష్టంగా కంటికి కనిపించే లోపం ఉన్నది, స్పష్టంగా**

[1] దీనిని అత్తిర్మిజి మరియు ఇబ్నె మాజా ఉల్లేఖించారు.

**అనారోగ్యంతో ఉన్నది, స్పష్టమైన కుంటితనం ఉన్నది మరియు ఎముకలు తేలే బలహీనమైనది".[1]**

ఇమామ్ తిర్మిజీ రహిమహుల్లాహ్ ఇలా తెలిపారు: ఇది జ్ఞానమున్నవారి వద్ద ఆచరణలో ఉంది"[2].

తమత్తు (హజ్) హదీ మరియు ఉద్హియా జంతువులను జిబాహ్ చేయుటకు సమయం పండుగ నమాజు తరువాత మొదలుకొని తష్రీఖ్ దినాల చివరి వరకు ఉంటుంది.

తన తమత్తు లేదా ఖిరాన్ (హజ్) హదీ నుండి మరియు తన ఉద్హియా నుండి తినడం, మరియు దానిని మూడుగా విభజించి ఒక భాగాన్ని ఖుర్బానీ బహుమతిగా ఇవ్వడం, ఒక భాగాన్ని సదఖా చేయటం అభిలాషణీయం; అల్లాహ్ ఇలా సెలవిస్తునాడు:

﴿... فَكُلُواْ مِنۡهَا وَأَطۡعِمُواْ ٱلۡبَآئِسَ ٱلۡفَقِيرَ ٢٨﴾ [الحج]

**"కావున దానిని (వాటి మాంసాన్ని) తినండి మరియు లేమికి గురి అయిన నిరుపేదలకు తినిపించండి". [22:28]**

జుబ్రాన్ హదీ: ఇది ఇహ్రామ్ నిషేధితాలలో ఒకటి చేసినప్పుడు లేదా ఒక విధిని వదిలినప్పుడు ఇవ్వబడుతుంది; దానిలోంచి ఏమీ తినకూడదు.

---

1 దీనిని అబూదావూద్, తిర్మిజీ, నసాయీ, ఇబ్నె మాజా ఉల్లేఖించారు.

2 దీనిని తిర్మిజీ ఉల్లేఖించారు.

ఖుర్బానీ చేయదలచినవారు జిల్ హిజ్జా మొదటి పది రోజులు ప్రారంభమైనప్పుడు ఖుర్బానీ ఇచ్చేవరకు తమ వెంట్రుకల్ని, గోళ్ళను కొంచెమైనా కత్తిరించుకోరాదు; దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు:

((إِذَا دَخَلَ الْعَشَرُ، وَأَرَادَ أَحَدُكُمْ أَنْ يُضَحِّيَ؛ فَلَا يَأْخُذُ مِنْ شَعْرِهِ وَلَا مِنْ أَظْفَارِهِ شَيْئًا، حَتَّى يُضَحِّيَ))

**"మీలో ఎవరు ఖుర్బానీ చేయాలని సంకల్పిస్తే, జిల్ హిజ్జా యొక్క మొదటి దశకం ప్రారంభమైనప్పుడు, ఖుర్బానీ చేసేంత వరకు తన వెంట్రుకలు మరియు గోర్లు కత్తిరించకూడదు".**[1]

అతడు వాటిలో ఏదైనా చేసినట్లయితే, అస్'తగ్'ఫిరుల్లాహ్ (అల్లాహ్ నన్ను క్షమించు) అని ప్రార్థించాలి, అతనికి ఎటువంటి పరిహారం లేదు.

హదీ మరియు ఉద్హియా మరియు ఇతర జంతువులను జిబాహ్ చేయుట యొక్క విధానం ఈ విధంగా ఉంది:

1 - జిబాహ్ చేయునది వివేకం కలిగిన ముస్లిం లేదా కితాబీయే చేయాలి. మరియు జిబాహ్ చేయునప్పుడు అల్లాహ్ కొరకు మాత్రమే చేయాలి. మరియు అల్లాహేతరుల కొరకు జిబాహ్ చేయ కూడదు. మరియు జిబాహ్ లేదా ఖుర్బానీ చేసినప్పుడు అల్లాహ్ పేరును ప్రస్తావించాలి. మరియు పదునైన సాధనంతో జిబాహ్

---

[1] దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

చేయాలి, కానీ దంతం లేదా గోరు వాడకూడదు. మరియు రక్తం ప్రవహించేటట్లు చేయాలి. మరియు జిబాహ్ చేయునది ధర్మపద్ధతిలో అనుమతించబడినవాడై ఉండాలి.[1]

2- ఖుర్బాని కోసం పశువును ఎంచుకునేటప్పుడు, అది పూర్తిగా సరిగ్గా ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి; ఎందుకంటే

((ضَحَّى رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ بِكَبْشَيْنِ أَمْلَحَيْنِ، أَقْرَنَيْنِ، ذَبَحَهُمَا بِيَدِهِ، وَسَمَّى، وَكَبَّرَ، وَوَضَعَ رِجْلَهُ عَلَى صِفَاحِهِمَا))

**"ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రెండు నల్లటి మచ్చలు గల తెల్లగా ఉన్న కొమ్ములు కలిగిన గొర్రెపోతులను తన చేతితో జుబహ్ చేశారు, జుబాహ్ చేసేటప్పుడు బిస్మిల్లాహ్, అల్లాహు అక్బర్, అని తన కాలు దానిప్రక్కపై పెట్టారు".**[2]

3- జిబహ్ చేయబడే జంతువు పట్ల ఇహ్సాన్, అంటే జిబహ్ సమయంలో దానిని ఉపశమనమును కలిగించడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడం. అందులో భాగంగా: పదునైన కత్తితో జిబహ్ చేయడం, మరియు జిబహ్ చేసే స్థలంలో దానిని బలంగా మరియు వేగంగా నడపడం; ఎందుకంటే, శరీరాన్ని బాధించకుండా అత్యుత్తమ రీతిలో ప్రాణాన్ని త్వరగా తీసివేయడం అవసరం. షద్దాద్ బిన్ ఔస్ రజియల్లాహు అన్హు

---

[1] అల్ ఉద్హియా యొక్క నియమాలు, అల్లామా ముహమ్మద్ బిన్ ఉథైమిన్, (పుట 56 – 87).

[2] దీనిని బుఖారీ మరియు ముస్లిం ఉల్లేఖించారు.

ఉల్లేఖనం ప్రకారం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి నేను రెండు విషయాలను గుర్తుంచుకున్నాను, ఆయన అన్నారు:

((إِنَّ اللَّهَ كَتَبَ الْإِحْسَانَ عَلَى كُلِّ شَيْءٍ، فَإِذَا قَتَلْتُمْ فَأَحْسِنُوا الْقِتْلَةَ، وَإِذَا ذَبَحْتُمْ فَأَحْسِنُوا الذَّبْحَ، وَلْيُحِدَّ أَحَدُكُمْ شَفْرَتَهُ، فَلْيُرِحْ ذَبِيحَتَهُ))

**"నిశ్చయంగా అల్లాహ్ ప్రతీ విషయం పై ఇహ్సాన్ ను విధి చేశాడు, కాబట్టి మీరు ఉత్తమంగా వదించండి, ఉత్తమంగా జుబాహ్ చేయండి, మీ కత్తులను పదును పర్చుకోండి, జంతువులకు శాంతిని ప్రసాదించండి".[1]**

జంతువు చూస్తుండగా కత్తిని పదును చేయడం మాన్యతకు భంగంగా (అప్రియంగా) పరిగణించబడుతుంద; ఇబ్నె ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖిస్తూ తెలిపారు:

أَمَرَ النَّبِيُّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ بِحَدِّ الشِّفَارِ، وَأَنْ تُوَارَى عَنِ الْبَهَائِمِ، وَقَالَ: ((إِذَا ذَبَحَ أَحَدُكُمْ؛ فَلْيُجْهِزْ))

**"ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కత్తులను పదును చేసుకోవాలని మరియు జంతువుల నుండి దాచాలని ఆదేశించారు, మరియు ఇలా అన్నారు: 'మీలో ఎవరు జుబాహ్ చేస్తే; దానిని త్వరగా ముగించండి.'"[2]**

---

[1] దీన్ని ముస్లిం ఉల్లేఖించారు.

[2] దీన్ని అహ్మద్, ఇబ్నె మాజ ఉల్లేఖించారు.

4- ఖుర్బానీ ఒంటెలతో ఉంటే; వాటిని ఎడమ కాలు కట్టిన స్థితిలో నిలబెట్టి నహర్ చేయాలి; అబ్దుల్లా ఇబ్నె ఉమర్ రదియల్లాహు అన్హుమా ఉల్లేఖనం ప్రకారం, ఆయన ఒక వ్యక్తి వద్దకు వచ్చాడు అతను ఒంటెను కూర్చోబెట్టి నహర్ (జిబహ్) చేస్తున్నాడు అప్పుడు అతనితో 'దానిని నిలబెట్టి గట్టిగా కట్టు అప్పుడు నహర్ చేయి'ఇదే మహనీయ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లామ్ వారి సున్నత్ 'అని అన్నారు.[1]

5- (ఖుర్బానీ పశువు) ఒంటె కాకపోతే, దానిని దాని ఎడమ భాగాన నేలపై పడుకోబెట్టాలి, మరియు దాని మెడకు కుడి వైపున ఒక పాదాన్ని ఉంచాలి; తద్వారా దానిని సులభంగా జిబహ్ చేయవచ్చు; అనస్ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం:

((ضَحَّى رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ بِكَبْشَيْنِ، أَمْلَحَيْنِ، أَقْرَنَيْنِ، ذَبَحَهُمَا بِيَدِهِ، وَسَمَّى، وَكَبَّرَ، وَوَضَعَ رِجْلَهُ عَلَى صِفَاحِهِمَا))

**"ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రెండు నల్లటి మచ్చలు గల తెల్లగా ఉన్న కొమ్ములు కలిగిన గొర్రెపోతులను తన చేతితో జుబహ్ చేశారు, జుబాహ్ చేసేటప్పుడు బిస్మిల్లాహ్ అల్లాహు అక్బర్ అని తన కాలు దానిప్రక్కపై పెట్టారు".**[2]

---

[1] దీనిని బుఖారీ మరియు ముస్లిం ఉల్లేఖించారు.

[2] దీనిని బుఖారీ మరియు ముస్లిం ఉల్లేఖించారు

6- జిబహ్ మరియు ఖుర్బానీ సమయంలో బిస్మిల్లాహ్ చెప్పటం తప్పనిసరి, అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿فَكُلُواْ مِمَّا ذُكِرَ ٱسۡمُ ٱللَّهِ عَلَيۡهِ إِن كُنتُم بِـَٔايَٰتِهِۦ مُؤۡمِنِينَ ١١٨﴾ [الأنعام]

**"కావున మీరు ఆయన సూచనలను (ఆయాత్ లను) విశ్వసించేవారే అయితే, అల్లాహ్ పేరు స్మరించబడిన దానినే తినండి".** [6:118] మరియు అల్లాహ్ సెలవిచ్చాడు:-

﴿وَلَا تَأۡكُلُواْ مِمَّا لَمۡ يُذۡكَرِ ٱسۡمُ ٱللَّهِ عَلَيۡهِ وَإِنَّهُۥ لَفِسۡقٞۗ وَإِنَّ ٱلشَّيَٰطِينَ لَيُوحُونَ إِلَىٰٓ أَوۡلِيَآئِهِمۡ لِيُجَٰدِلُوكُمۡۖ وَإِنۡ أَطَعۡتُمُوهُمۡ إِنَّكُمۡ لَمُشۡرِكُونَ ١٢١﴾ [الأنعام]

**"మరియు అల్లాహ్ పేరు స్మరించబడని దానిని తినకండి. మరియు అది (తినటం) నిశ్చయంగా పాపం. మరియు నిశ్చయంగా, మీతో వాదులాడటానికి షైతానులు తమ స్నేహితులను (అవులియాలను) ప్రేరేపింపజేస్తారు. ఒకవేళ మీరు వారిని అనుసరిస్తే! నిశ్చయంగా, మీరు కూడా అల్లాహ్ కు సాటి (భాగస్వాములు) కల్పించిన వారవుతారు".** [6:121] దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు:

((مَا أَنْهَرَ الدَّمَ وَذُكِرَ اسْمُ اللَّهِ عَلَيْهِ؛ فَكُلُوهُ مَا لَمْ يَكُنْ سِنًّا وَلَا ظُفْرَ))

**"(జిబహ్ చేస్తున్నప్పుడు) రక్తం ప్రవహించేలా చేయగలిగేంత వరకు మరియు అల్లాహ్ యొక్క నామస్మరణతో చేయబడినంత**

**వరకు, మీరు దానిని తినవచ్చు. అయితే అది (జిబహ్) దంతాలతో గానీ లేదా గోళ్ళతో గానీ చేయబడ కూడదు".[1]**

జాబిర్ రదియల్లాహు అన్హు చెప్పిన హదీసు ప్రకారం, తక్బీర్ "అల్లాహు అక్బర్" తో పాటు తస్మియా పలకడం ముస్తహబ్. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తో కలిసి ముసల్లాలో ఈద్ అల్ అద్హా ప్రార్థనలో పాల్గొన్నాను. ఆయన తన ఖుత్బా ముగించాక, తన మింబర్ నుండి దిగారు. ఒక పొట్టేలు తీసుకురాబడింది, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తన చేతులతో దానిని బలి చేశారు, మరియు అన్నారు:

((بِسْمِ اللَّهِ وَاللَّهُ أَكْبَرُ، هَذَا عَنِّي وَعَنْ مَنْ لَمْ يُضَحِّ مِنْ أُمَّتِي))

**"అల్లాహ్ పేరుతో (జిబహ్ చేస్తున్నాను) అల్లాహ్ అందరికన్నా గొప్పవాడు. ఇది నా తరుపున మరియు నా ఉమ్మతిలో ఖుర్బాని చేయని వారి తరుపున."[2]**

7- గొంతు, అన్నవాహిక, రెండు గొంతు నరాలు వద్'జైన్'ల నుండి రక్తం ప్రవహించేలా చేయడం: ఇమామ్ ఇబ్న్ బాజ్ రహీమహుల్లాహ్ ఇలా అన్నారు: ఒంటెలు, ఆవులు మరియు గొర్రెలను షరియా ప్రకారం వధించడం మూడు విధాలుగా ఉంటుంది:

---

[1] దీనిని బుఖారీ, ముస్లిం ఉల్లేఖించారు.

[2] దీనిని అబూదావుద్, తిర్మిజీ ఉల్లేఖించారు. మరియు అల్బానీ గారు దీనిని ప్రామాణికమైనదిగా తెలియపరచారు.

మొదటి పరిస్థితి: జుబాహ్ చేసే వ్యక్తి గొంతు, అన్నవాహిక మరియు రెండు రక్తనాళాలను కోయాలి, ఇది పూర్తి జుబాహ్ మరియు ఉత్తమమైనది. ఈ నాలుగు కోయబడినట్లైతే; జుబాహ్ అన్ని పండితుల అభిప్రాయములో హలాల్.

రెండవ పరిస్థితి: గొంతు, అన్నవాహిక మరియు రెండు నరాలలో ఒకదానిని కోయడం; ఇది హలాల్, సరైనది మరియు మంచిది, మొదటి దాని కంటే తక్కువ అయినప్పటికీ.

మూడవ స్థితిలో: గొంతు మరియు అన్నవాహికను మాత్రమే కోయడం, రెండు గొంతు నరాలు కాకుండా; ఇది కూడా సరైనది, మరియు చాలా మంది విద్వాంసులు దీనిని అంగీకరించారు, మరియు వారి ఆధారం ప్రవక్త  యొక్క మాట:

((مَا أَنْهَرَ الدَّمَ وَذُكِرَ اسْمُ اللَّهِ عَلَيْهِ فَكُلُوا، لَيْسَ السِّنَّ وَالظُّفْرَ))

**(జిబహ్ చేస్తున్నప్పుడు) రక్తం ప్రవహించేలా చేయగలిగేంత వరకు మరియు అల్లాహ్ యొక్క నామస్మరణతో చేయబడినంత వరకు, మీరు దానిని తినవచ్చు. అయితే అది (జిబహ్) దంతాలతో గానీ లేదా గోళ్ళతో గానీ చేయబడ కూడదు.**[1] ఇది ఈ విషయములో ఎంపిక చేయబడినది.[2]

---

[1] దీన్ని బుఖారీ, ముస్లిం ఉల్లేఖించారు.

[2] చూడండి: మజ్మూఉ ఫతావా ఇబ్న్ బాజ్ (18/26).

అల్లాహ్ మాకు నేర్పినదానితో మాకు లాభం కలిగించుగాక మరియు మాకు లాభం కలిగించేది మాకు నేర్పుగాక. నిశ్చయంగా ఆయన అమితంగా దాతృత్వం గలవాడు మరియు ఔదార్యుడు. మరియు అల్లాహ్ మన ప్రవక్త ముహమ్మద్ పై, ఆయన కుటుంబముపై శుభాలను, శాంతిని విస్తారంగా కురిపించుగాక

رئاسة الشؤون الدينية
بالمسجد الحرام والمسجد النبوي

رسالة الحرمين

# Message of The Two Holy Mosques

## Shar‘i guidance content for the visitors of the Holy Mosque and the Prophet's Mosque in languages